అన్నదాన పథకానికి రూ.10 లక్షలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్న దాన పథకానికి అనకాపల్లికి చెందిన బోకం అష్టలక్ష్మి కుటుంబం మంగళవారం రూ.10లక్షలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని ఆలయ పాలక మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకి అందజేసి అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అనంతరం దాత కుటుంబంకు ఆలయ మర్యాదలతో స్వామీ అమ్మవార్ల దర్శనం కల్పించారు.

మున్సిపల్ ఉద్యోగి ఇంట్లో...

భారీగా ఇంటి పట్టాలు స్వాధీనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాజీవ్‌నగర్‌లోని ఓ మున్సిపల్ ఉద్యోగి ఇంటిలో సుమారు 309 ఇంటి పట్టాలను రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. రాజీవ్‌నగర్‌లో ఇంటి పట్టాలు సంబంధించి పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందన్న ప్రచారం నేపథ్యంలో ఓ ఉద్యోగి వద్ద భారీ స్థాయిలో పట్టాలు వెలుగు చూడటం చర్చనీయాంశంగా మారింది.

నిరుపేదలకు పక్కా ఇళ్లు కల్పించాలని లక్ష్యంగా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం(వైయస్సార్) హయాంలో సుమారు ఏడు వేల మంది నిరుపేదలకు రాజీవ్ నగర్‌ను ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేశారు. అయితే రాజీవ్ నగర్‌లో ఇంటి పట్టాలకు సంబంధించి రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమార్కులు బినామీ పట్టాలను సృష్టించుకుని తీవ్ర అవకతవకలకు పాల్పడినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ ఉద్యోగి వద్ద భారీగా ఇంటి పట్టాలు ఉన్నట్లు అందిన సమాచారం మేరకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో తహశీల్దారులు రూప్ చంద్, సుధీర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ శ్రీకాళహస్తి రెండవ పట్టణ సిఐ మల్లికార్జున రెవెన్యూ సిబ్బంది తో కలసి 'అల్లూరియ్యా' ఇంటి లో సోదాలు నిర్వహించి కొన్ని వందల ఇంటి పట్టాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇంటి పట్టాలు ఎలా వచ్చాయి..? వీటికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. పోలీసులు ఆ ఉద్యోగిని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు.

శ్రీకాళహస్తి తహశీల్దార్ రూప్ చంద్ మాట్లాడుతూ రాజీవ్ నగర్ లో ఇంటి పట్టాలు పేరిట భారీగా జరుగుతున్న అవకతవకల పై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సదరు ఉద్యోగి ఇంటి నుంచి ఇంటి పట్టాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇంటి పట్టాల పేరిట అక్రమాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశాఖ ఉక్కు పరిశ్రమ

ప్రైవేటీకరణ ఆపాలి

- కార్మిక సంఘాల డిమాండ్
- నేడు తనపల్లి క్రాస్ వద్ద రాస్తారోకో

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ ఆపాలని మంగళవారం యశోదానగర్ ఎంబి. భవన్‌లో సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏఐటియుసి, సిపిఐ, కాంగ్రెస్, ఐఎన్‌టియుసి, టిడిపి, టిఎన్‌టియుసి స్థానిక హక్కులపోరాట సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయువు పట్టు లాంటి పరిశ్రమ విశాఖ ఉక్కు పరిశ్రమని, బంగారు గుడ్డుపెట్టే బాతులాంటి పరిశ్రమను కోసుకుతినాలని బిజెపి ప్రభుత్వ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. ఇటీవల కాలంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ పర్యటించి పరిశీలించిన కేంద్ర మంత్రి ఉదయం ఓ మాట సాయంత్రం ఓ మాట చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల బిజెపి వైఖరి మార్చుకొని స్టీల్ ప్లాంట్ గనులకు నిధులు కేటాయించాలని పోస్కో కంపెనీకి అప్పజెప్పేటటువంటి విధానం మానుకోవాలని హితవు పలికారు. ఈసందర్భంగా 3వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు తనపల్లిక్రాస్‌లో అన్ని కార్మిక సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకోకు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగానే ఈకార్యక్రమం చేపడుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జిల్లా నేతలు టి.సుబ్రమణ్యం, ఆర్.లక్ష్మి, సిఐటియు నగర కార్యదర్శి కే.వేణు గోపాల్, అధ్యక్షులు పి.మునిరాజా, భాస్కర్, ఈఎస్. కుమార్, బాలాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్‌కష్ణ, ఏఐటియుసి ఎండి రవి, టిడిపి నాయకులు మనోహర్ ఆచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్, హక్కుల పోరాట సమితి నాయకులు డిఎంసి భాస్కర్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటు కన్నా ఆపాలని వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశమైన నేతలు

గడువులోపు సాగర్ పనులు

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: వినాయకసాగర్ అభివద్ధి పనులను ఇచ్చిన గడువులోపు పూర్తిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలోని కరకంబాడీ మార్గంలో గల వినాయకసాగర్‌లో జరుగుతున్న అభివద్ధి పనులను మంగళవారం ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్‌సిటీ నిధులతో రెండు విడతలుగా 25 ఎకరాల్లో వినాయకసాగర్‌ను అభివద్ధి చేస్తున్నామని అన్నారు. నగర ప్రజలకు మరింత ఆహ్లాదాన్ని అందించేందుకు సాగర్‌లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, స్విమ్మింగ్ పూల్, ప్రజలు సేదతీరెందుకు వీలుగా పచ్చటి గడ్డితో లాన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సాగర్ మధ్యలో ఐలాండ్, లేజర్ షో కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా పనులు చేస్తూనే ఉన్నారని, ఈ పనులన్నీ కూడా ఇచ్చిన గడువు లోపు సకాలంలో సాగర్ పనులు పూర్తిచేయించాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీఈ విజయ కుమార్ రెడ్డి, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, తదితులున్నారు.

నూతన ధరతో ఇన్నోవా క్రిస్టల్ మోటార్స్

ప్రజాశక్తి-తిరుపతి సిటి: ఇన్నోవా క్రిస్టల్ మోటార్స్ నూతన ధరలను ప్రకటించింది. ఈ సందర్భంగా టయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ "నూతన ఇన్నోవా క్రిస్టల్ డీజిల్ టాప్ టూ గ్రేడ్ ధరలను వెల్లడించేందుకు సంతోషిస్తున్నాము. ఈ వాహనాన్ని వినియోగదారులు అన్ని నూతన వేరియంట్లలోనూ ఆదరిస్తున్నారు. దీని కఠినమైన, ధడమైన ముందు భాగం, శైలి, సౌకర్యం, పనితీరు, ఖచ్చితమైన సమ్మేళనంతో నూతన ఇన్నోవా క్రిస్టా ఖచ్చితంగా ఇన్నోవా వారసత్వంను ముందుకు తీసుకు వెళుతుంది. ఈ వాహనంలో అత్యాధునిక భద్రతా ఫీచర్లు ప్రయాణీకులకు అత్యున్నత భద్రతను అందించనున్నాయి. ఈ వాహనం అందించే మెరుగైన డ్రైవింగ్ అనుభవాలను మా వినియోగదారులు ఆస్వాదించడంతో పాటుగా ప్రశంసించగలరనే నమ్మకంతో ఉన్నాము"అని అన్నారు. ఈ నూతన ఇన్నోవా క్రిస్టాను 50వేల రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చు. వినియోగదారులు డీలర్ ఔట్‌లెట్లుతో పాటుగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చనీ సూచించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ పిసి రాయులు బట్టలు పంపిణీ చేశారు. అలాగే ఈఎస్ఐ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్, ప్రముఖ సామాజిక వైద్యశాస్త్ర నిపుణులు డాక్టర్ రెడ్డప్ప ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్, డాక్టర్ వైయస్సార్ ప్రజాప్రస్థానం సేవ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు వారి ట్రస్టు ద్వారా వితరణ చేసిన దుస్తులను 200 మంది కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, హ్యూమన్ రైట్స్ జిల్లా సభ్యులు ఏ.పుష్పలత, బండి మధుసూదన్‌రెడ్డి, యు.కష్ణమూర్తి, పేరూరు సుధాకర్ రెడ్డి, ఈఎస్ఐ హాస్పిటల్ వైద్యసిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు, కార్మికులు పాల్గొన్నారు.

గంగజాతరకు రూ.10వేలు విరాళం

చెక్ అందజేసిన మత్స్యశాఖ అధికారులు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి శ్రీతాతయ్య గుంట గంగమ్మ జాతర నిర్వహణకు కోసం తిరుపతి మత్స్యశాఖ అధికారులు తమ వంతుగా రూ.10వేలు విరాళం ఇచ్చారు. ఈమేరకు మంగళవారం ఉదయం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని పద్మావతిపురంలోని వారి నివాసం వద్ద కలుసుకుని, చెక్కు అందజేశారు. మత్స్యశాఖకు చెందిన రాజేష్‌రెడ్డి, సుమంత్, వెంకట రమణ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్‌నేరాలకు అడ్డుకట్ట : డిఐజి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్.ఎన్. అమ్మిరెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వర రెడ్డితో కలిసి పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్, సైబర్ ల్యాబ్‌లను మంగళవారం పరిశీలించారు. అక్కడ సిబ్బంది విధులను అడిగి తెలుసుకుని, ప్రస్తుత పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాన్ని సిబ్బందికి సూచించారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ క్రైం నేరాల వలన ఎందరో అమాయక ప్రజలు యువత మోసపోతున్నారని, రోజు రోజుకి కొత్త కొత్త నేరాలు చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని, వాటికి అనుగుణంగా పోలీసు వారు నైపుణ్యాభివద్ధి ని పెంచుకొని అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సైబర్ బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వీలైనంత త్వరగా దర్యాప్తు చేపట్టి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పోలీస్ శాఖకు అత్యంత ముఖ్యమైన ఒక ఆయుధమని, ఏ విషయాన్ని అయినా ప్రజలు ముందుగా 100 ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరవేస్తారు. ఈ విషయాలను ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులకు చేరవేయడం కానీ, అప్రమత్తం చేయడం కానీ, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారానే జరుగుతుందని, తద్వారా శాంతి భద్రతల పరిరక్షణకు ఒక దిక్సూచిగా కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు వెంకటరావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, డిఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, కమాండ్ కంట్రోల్ రూమ్, సైబర్ ల్యాబ్ సిబ్బంది ఉన్నారు.

చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి

సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి ఆదేశించారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు ఎంఎస్‌కెలతో వారి పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఎంఎస్‌కెల జాబ్‌చార్ట్, ప్రవర్తన నియమావళిని వివరించారు. గృహహింస, వరకట్న, లైంగిక వేధింపులు, ఈవ్‌టీజింగ్ వంటి సామాజిక దురాచారాలైన మహిళా సమస్యలపై తరచుగా సమాచార సేకరణ చేసి తమతమ ఎస్‌హెచ్‌ఒలకు నిరంతరం సమాచారం అందించాలన్నారు. కళాశాల, పాఠశాల, అంగన్‌వాడీ, హాస్టళ్లను సందర్శించి నేటి సమాజంలో మహిళలపై ఎక్కువగా జరుగుతున్న నేరాలైన గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, ప్రేమ వలలో పడిపోవడం, దిశ యాప్ రిజిస్ట్రేషన్, సోషల్ మీడియా మోసాలు, రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రతినెలా జరిగే క్రైం మీటింగ్‌లో జిల్లావ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన మహిళా పోలీసులకు తగిన అవార్డులు, రివార్డులతో ప్రోత్సాహకాలు అందించనున్నట్లు చెప్పారు. ఎస్‌పి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు, విహారయాత్రలకు వెళ్లే అవకాశం ఉందని, మహిళా పోలీసులు తమ పరిధిలోని లాక్డ్ హౌస్‌లను గుర్తించి యాప్ సేవల ద్వారా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. అదనపు ఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, విమల కుమారి నేర విభాగం, డిఎస్పిలు నరసప్ప వెస్ట్, రామరాజు దిశా పాల్గొన్నారు.

తీరనున్న టిటిడి ఉద్యోగుల కల..

వడమాలపేటలో పనులు ప్రారంభం

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాల కొరకు ఎన్నో ఏళ్లుగా పోరాటాలు జరిగాయి. ఉద్యోగుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వడమాటపేట దగ్గర 300 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఇందుకు సుమారు రూ.63కోట్ల టీటీడీ యాజమాన్యం జిల్లా కలెక్టర్‌కి చెల్లించారు. ఇందుకు సంబంధించిన పనులను చెప్పటడానికి టెండర్ల ప్రక్రియ ముగిసింది. సర్వే, తుడా అప్రూవల్ కొరకు ఒక టెండర్ క్లీనింగ్, చెట్లను తొలగించుటకు ఒక టెండర్ అప్రూవల్ అయ్యాయి. ఈ ఆదివారం నుంచి చదును చేసే పనులను ప్రారంభించారు. ఇందుకు సంబంధించి తిరుపతి జెఇఓ వీరబ్రహ్మంతో కొన్ని సమావేశాలు జరిగాయి. ఇంతకు మునుపు జేఈవో సదాభార్గవి ఇంచార్జిగా ఉన్నప్పుడు అనేక సమావేశాలు నిర్వహించి 300 ఎకరాల స్థలాన్ని స్వాధీన పరచుకోవడం జరిగింది. గతం ఈఓగా ఉన్న జవహర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి భూమి రావడానికి కషి చేశారు. తదుపరి జీవో నెంబర్ 43లో చనిపోయినకి, పదవీవిరమణ పొందినవారికి మినహాయింపు కొరకు, పెండింగ్‌లో ఉన్న 132 ఎకరాల స్థలం కేటాయింపులో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కారం కొరకు గత నెలలో టీటీడీ ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ నాయకులు విజయవాడ వెళ్లి రావడం జరిగింది. ఈనెలలో జరగబోవు పాలకమండలి సమావేశంలో 30కోట్లు చెల్లించడానికి ప్రతిపాదనలు వెళున్నాయి. ఈనేపధ్యంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి నేతత్వంలో మే1 తేదీన హసింగ్ సొసైటీ నాయకులు, టీటీడీ ఉన్నతాధికారులు చర్చించడం జరిగింది. జులై 1వ తేదీ లోపు పనులను పూర్తిచేసి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి విచ్చేయు సందర్భంగా ఇంటిస్థలాల కేటాయింపు జరగాలి. అందుకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈసందర్భంగా ఇంటి స్థలాల మౌలిక వసతులు టీటీడీ కల్పించాలని కోరగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకొంటామని ఈవో ధర్మారెడ్డికి తెలియచేశారు. సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జేఈవో సదాభార్గవి, నాగేంద్ర కిషోర్, ఎఫ్అండ్ సిఏఓ బాలాజీ, చీఫ్‌ఇంజినీర్ నాగేశ్వరరావు, డివైఈవో గోవిందరాజులు, జిఎంట్రాన్స్పోర్ట్ శేషారెడ్డి, వెల్ఫర్ ఆఫీసర్, స్నేహాలత, పిఆర్ఓ రవి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గంపల వెంకట రమణారెడ్డి, కార్యదర్శి గోల్కొండ వెంకటేశం, కోశాధికారి మెడికొండ ప్రసాదరావు, డైరెక్టర్లు మల్లారపు నాగార్జున, కె.ఇందిర, బానోతో భాస్కర్, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

హోరాహోరీగా సీఎం కప్ పోటీలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ సీఎం కప్ పోటీలలో భాగంగా మొదటి రోజు తిరుపతిలోని అగ్రికల్చరల్ కాలేజీ గ్రౌండ్‌లో మొట్టమొదటి ఫుట్ బాల్ పోటీ ఈస్ట్ గోదావరి, కడప జిల్లాల మధ్య ప్రారంభ మ్యాచ్‌ను తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై .ప్రవీణ్ ప్రారంభించారు. ఫుట్‌బాల్ క్రీడాకారులను సయ్యద్ సాహెబ్ చీఫ్ కోచ్ ప్రవీణ్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా చీఫ్ కోచ్ ఎస్.కె షఫీ, తిరుపతి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డప్ప, టోర్నమెంటు ఛైర్మన్ అజయ్ కుమార్, డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

హోరాహోరీగా పోటీలు: సిఎం కప్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. మంగళవారం అనంతపురం, ప్రకాశం జిల్లాల మధ్య హాకీ పోటీలో 8-0 స్కోర్‌తో అనంతపురం గెలుపొందింది. రెండో మ్యాచ్‌లో ఈస్టు గోదావరి, కర్నూలు మధ్య 17-0 స్కోర్‌తో ఈస్టు గోదావరి జట్టు గెలిచింది. నెల్లూరు, కడప జట్ల మధ్య 12-0 తేడాతో నెల్లూరు గెలుపొందింది. విశాఖపట్నంపై శ్రీకాకుళం 10-5 స్కోర్‌తో విజయం సాధించారు. పురుషుల హాకీ విభాగంలో శ్రీకాకుళం 1-0 తేడాతో విజయం సాధించింది. కర్నూలు, విశాఖపట్నం మ్యాచ్ డ్రాగా ముగిసింది. అనంతపురం, కడప మధ్య 2-1 తేడాతో కడప గెలుపొందింది. ఈస్టు, వెస్ట్ మధ్య మ్యాచ్ డ్రాగా ముగిసింది. గుంటూరు, విజయనగరం మ్యాచ్‌లో విజయనగరం విజయం సాధించింది. కర్నూలు, శ్రీకాకుళం 1-1 డ్రాగా ముగిసింది. కబడ్డీ పోటీల్లో నెల్లూరు, గుంటూరు మధ్య గుంటూరు విజయం సాధించింది. ప్రకాశం, విశాఖపట్నం మధ్య విశాఖపట్నం విజయం సాధించింది. కడప, కృష్ణ మధ్య కడప విజయం సాధించింది. పురుషుల విభాగంలో ఈస్టు గోదావరి, వెస్ట్ గోదావరి, శ్రీకాకుళం జిల్లాలు విజయం సాధించాయి. టెన్నిస్ విభాగంలో కడప, విశాఖపట్నం విజయం సాధించాయి. మహిళల విభాగంలో కడప, విశాఖ విజయం సాధించాయి.

రెండు రోజులుగా జరుగుతున్నటువంటి బ్యాడ్మింటన్ టీం ఛాంపియన్షిప్ పోటీలు తుది దశకు చేరాయి పురుషుల విభాగంలో వెస్ట్ గోదావరి, నెల్లూరు, కష్ణ, కడప జిల్లాలు నాకౌట్ దశకు చేరగా, మహిళల విభాగంలో కష్ణ, వైజాగ్, కడప, వెస్ట్ గోదావరి జట్లు అర్హత సాధించాయి ఈ క్రీడలను సెట్విన్ సీఈవో. మురళీకష్ణ రెడ్డి పర్యవేక్షించారు.

ఈ ప్రశ్నకు బదులేది...?

కలెక్టర్ జీఓను అమలు పరచకుండా వీధులు ఊడ్చడం న్యాయమా..





ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానంలో సులభ్ కార్మికులు గత కొన్నాళ్లుగా సమ్మెలో పాల్గొంటున్నారు. జీతం పెంచమని కోరుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడం మాని కలెక్టర్, ఈవో, ఐపీఎస్, ఐఏఎస్‌లు చీపుర్లు పట్టి పారిశుధ్య పనుల్లో పాల్గొంటున్నారు. విచిత్రం ఏమిటంటే గత ఏడాది మార్చి 29న ప్రొసీడింగ్స్ నెం. ఏ/105/2022 పేరుతో జిల్లా కలెక్టర్ ఒక ఉత్తర్వు జారీచేశారు. ఆప్రకారం ఏ కార్మికుడు, కార్మికురాలినైనా ఒకరోజు పనిచేయిస్తే రూ.679లు విధిగా వేతనం కింద చెల్లించాల్సి ఉందని ఈవోకు కూడా ఈ ఉత్తర్వుల కాపీని పంపారు. దీనికి భిన్నంగా కేవలం రూ.300లు కంటే తక్కువగా టిటిడిలో చెల్లిస్తున్నారు. కార్మికుల గోడును పట్టించుకోకుండా కలెక్టర్ తానిచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా తానే వీధులు ఊడ్చడం ఎంతవరకూ సమంజసమని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు.

వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: పట్టణంలోని కార్పొరేట్ విద్యాసంస్థలన్ని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తూ కనీసం వేసవి సెలవులు కూడా ఇవ్వకుండా కళాశాలలు నిర్వహిస్తామన్నారని, సదురు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డీఈఓ విశ్వనాథ నాయక్‌కి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవ్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల మానసిక పరిస్థితులకు విరుద్ధంగా నిత్యం వారు బట్టి చదువుల వైపు ప్రోత్సాహించడమే కాకుండా వేసవి సెలవులలో సైతం వారిని అదే మార్గంలో ప్రయాణించేలా పరీక్షలు పూర్తయిన వెంటనే తదుపరి సంవత్సరానికి సంబంధించిన పాఠాలను బట్టి పట్టిస్తున్నారని తెలిపారు. ఇటువంటి ఒత్తిడి కారణంగానే అనేక మంది విద్యార్థులు బయటపడలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు తాము తరగతులకి హాజరుకాలేమని చెప్తే యాజమాన్యాలు వారిపట్ల అమర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు అన్ని ప్రయివేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు నిబంధనలకి విరుద్ధంగా పదవతరగతి ఫలితాలు విడుదల చేయకముందే 75శాతం అడ్మిషన్లు చేశారని తెలిపారు. జిల్లా ఆర్ఐఓ కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆర్ఐఓ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే తరగతులు నిర్వహిస్తున్న ఉదాసీనంగా వ్యవహరిస్తున్నరని తక్షణమే అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే జరిగే పరిణామాలకు ఆర్ఐఓ బాధ్యత వహించాలని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి, ఉపాధ్యక్షులు అక్బర్, నాయకులు సునీల్, ప్రవీణ్, వేమన, ఉపేంద్ర, రఘు తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ ప్రైవేటీకరణ వద్దు: ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: మేడే సందర్భంగా మే ఒకటో తేదీన ఆర్టీసీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి డిపోలోను నిరసించారు. తిరుపతి, అలిపిరి, మంగళం, వెంకటగిరి, గూడూరు, వాకాడు, సూళ్లూరుపేట డిపోలలో జెండా ఆవిష్కరణ చేసి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీ కరణ చేయవద్దని, కార్మికులకు రావాల్సినటువంటి బకాయిలను చెల్లించాలని, కార్మికులందరూ ఐక్యతగా ఉండాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో నాయకులు కె.పరశురాం, సి.భాస్కర్, శివకుమార్, మల్లికార్జున, డి.రమణయ్య, కెవిస్ వాసు, ఆర్.కృష్ణయ్య, ఎన్‌వికె రెడ్డి, సి.నాగ రాజు, ఎస్ఎస్ మణ్యం పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రపంచ 'మేడే' దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం మండలంలోని ఆటో కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు. మంగళవారం భాకరాపేటలో జరిగిన పంపిణీ కార్యక్రమానికి ఆటోకార్మికులు మోహిత్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. ఏటా రూ.10 వేలు అందించి అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలాం యుగంధర్‌రెడ్డి, సర్పంచులు సాకిరి భూపాల్, వైసీపీ కన్వీనర్ గురుశంకర్, వైస్ ఎంపీపీ సునీత దాము, మైనారిటీ నాయకులు కరీమ్, సాబాద్, ఆటో కార్మికులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుచానూరు: అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో ఆటో కార్మికులకు మూడు జతల ఖాకీ దుస్తులు అందజేసి గౌరవించారు. మంగళవారం చంద్రగిరి వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా పాకాల మండలంలో ప్రారంభించిన దుస్తుల పంపిణీ కార్యక్రమం భాకరాపేట, యర్రావారి పాలెం, చంద్రగిరి, మంగళం, తిరుచానూరు, రామచంద్రాపురం, మల్లంగుంట ప్రాంతాల్లో దాదాపు 2,500 మందికి పైగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులతో మోహిత్ రెడ్డి ఆత్మీయంగా మాట్లాడారు.

మహిళా వర్సిటీలో పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణం

ప్రజాశక్తి-క్యాంపస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏకైక మహిళా విశ్వవిద్యాలయం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూర్తి సహాయ సహకారాలతో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని ఘనంగా పూర్తి చేయడం జరిగిందని వర్సిటీ కుల సచివులు ఆచార్య ఎన్. రజిని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ఏర్పాటు కోసం ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి పనులను టీటీడీ ప్రస్తుత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సహకారంతో పూర్తి చేసినట్లు తెలిపారు. శ్రీ పద్మావతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కోసం నిర్వహించాల్సిన క్రతువులను, కుంభాభిషేక మహోత్సవాలను గత మూడు రోజులుగా వర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పద్మావతి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆలయంలో శ్రీ పద్మావతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. మంగళవారం ఆలయంలో నిర్వహిస్తున్న కళశాభిషేకంలో రాష్ట్ర భూగర్భగనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీమణి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగిందన్నారు. వర్సిటీ ప్రాంగణంలో శ్రీ పద్మావతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, తిరుపతి పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

డంపింగ్ యార్డులో పనుల పరిశీలన

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణ సమీపంలోని రహదారి పక్కన ఉన్న డంపింగ్ యార్డును మంగళవారం ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, పురపాలక కమిషనర్ సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. భవిష్యత్తులో చేపట్టబోయే పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు డంపింగ్ యార్డు తరలింపులో స్వర్ణాంధ్ర చైర్మన్ పొనకా దేవసేనమ్మ, వైసీపీ నేత శివకుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. దేవసేనమ్మ పురపాలక సంఘం ఛైర్ పర్సన్‌గా ఉన్నప్పటి నుంచి సొంత నిధులు వెచ్చించి బాగు చేసేందుకు కృషి చేశారని కొనియాడారు. డంపింగ్ యార్డు తరలింపు అనంతరం ఇదే స్థలాన్ని దేనికి కేటాయించాలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నరసయ్య, అల్తాఫ్, భాస్కర్ గౌడ్, అన్నం మురళీ తదితరులు పాల్గొన్నారు.

పన్నులు పురపాలక కార్యాలయంలో చెల్లించండి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన పన్నులు పన్ను బకాయిదారులు, ఆయా సచివాలయాలు, పురపాలక కార్యాలయంలోనే ఇంటి, కుళాయి పన్నులు చెల్లించాలని గూడూరు పురపాలక కమిషనర్ సాయినాథ్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘానికి చెల్లించాల్సిన పన్నులను ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటిలో చెల్లించాలని సిబ్బంది కోరారని, కార్యాలయంలోనే పన్నులు చెల్లించాలని తెలిపారు. పురపాలక సిబ్బంది అంటూ కొందరు బకాయిదారులను నుండి నగదు ఫోన్ పే, గూగుల్ పే వసూలు చేస్తుండటంతో ఆయన స్పందించారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్రంలో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, దాని ఫలితమే ఉద్యోగ విజయోత్సవమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. పిళ్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జరిగిన ఉద్యోగ విజయోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ పిళ్లారిపట్టు పాలిటెక్నిక్ కాలేజీని ఏ లక్ష్యంతో అయితే అభివృద్ధి చేశామో.. ఇంత మంచి భవనాన్ని ఎందుకోసం నిర్మించామో.. ఆ లక్ష్యం నేడు నెరవేరిందనటానికి ఈ విజయోత్సవమే నిదర్శనమన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ హరి, ఏఎంసీ చైర్మన్ జయ ప్రకాష్, శంకర్, కౌన్సిలర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అద్దె'కు.. అందలం

- ఆ బస్సు సర్వీసుల వైపే అధికారులు మొగ్గు
- ఏపీఎస్ఆర్‌టీసీ ఆదాయానికి గండి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

అద్దె బస్సుల పెంపు సరైంది కాదు

అద్దె బస్సులను పెంచాలనుకోవడం సరైనది కాదు. ప్రభుత్వంలో విలీనం అయిన తర్వాత కొద్ది కొద్దిగా ప్రైవేట్ వాహనాలను వదిలించుకుని సొంత బస్సులు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం. అలా కాదని అద్దె బస్సుల వైపు మొగ్గు చూపడం సరైనది కాదు. దీంతో భవిష్యత్తులో సంస్థకు నష్టమే. ఇదే కొనసాగితే సంస్థ ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లే పరిస్థితి ఉంది.

- ఏపీఎస్ఆర్‌టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్.

అధికారుల అత్యుత్సాహం.. సొంత ఆదాయంపై అత్యాశ.. ఏపీఎస్ఆర్‌టీసీ ఆదాయానికి గండి కొడుతోంది. ప్రభుత్వ సంస్థ అయినా సొంత బస్సుల వైపు కన్నెత్తి చూడడం లేదు. అద్దె బస్సులకే ప్రాధాన్యత ఇస్తూ సంస్థ రాబడికి గండికొట్టేందుకు పూనుకున్నారు. జిల్లాలో కొత్తగా 223 అద్దె బస్సులకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. బయట వ్యక్తుల జేబుల నింపేందుకేనా..?

ఏపీఎస్ఆర్‌టీసీ ఇప్పుడు కాస్త ప్రజా రవాణా సంస్థగా మార్పు చెందింది. నష్టాల బాటలో ఉంటూ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు సైతం అవస్థలు పడుతున్నా సంస్థను ఎట్టకేలకు సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేశారు. ఇంకేముందు అన్ని సర్దుకుంటాయి. సమస్యల నుంచి గట్టెక్కొచ్చని అంద భావిస్తున్నారు. ఇదే తరుణంలో అధికారులు ఏకపక్ష నిర్ణయాలతో పూర్వ బాటను పట్టించనున్నారు. అందుకు నిదర్శనమే జిల్లా అధికారుల తాజా నిర్ణయం. తిరుపతి జిల్లాలో 11 ఆర్‌టిసి డిపోల నుంచి 845 బస్సులతో 2,50,000 మందికి రోజూ రవాణా సౌకర్యం అందిస్తున్నారు. 845 బస్సుల్లో 100 బస్సులు అద్దెవే. ఇది చాలదన్నట్లు ఇప్పుడు జిల్లా అధికారులు మరెన్ని అద్దె బస్సుల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రయాణీలకు అధిక రవాణా సౌకర్యం కల్పించాలనే సాకుతో మరో 223 అద్దె బస్సులను తిప్పేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇటీవల జిల్లా డిపో మేనేజర్లు, ఇతర అధికారులతో జరిగిన సమావేశంలో స్వయంగా అధికారులే ఈ నిర్ణయాన్ని సూచన ప్రాయంగా ప్రకటించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థ సొంత బస్సులను కొనుగోలు చేసి, ప్రతి పల్లెకు రవాణా సౌకర్యం కల్పించి రద్దీ ప్రాంతాలకు అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాల్సింది పోయి అద్దె బస్సులను నమ్ముకోవడం వెనుక ఉన్న మర్మమేమిటో అర్థం కావడం లేదు. ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న సంస్థ ఆదాయానికి ఇలా నిర్ణయాలకు గండి కొడుతాయని పలువురు హెచ్చరిస్తున్నారు. అధికారులు అద్దె బస్సుల కంటే సొంత బస్సుల వైపు దృష్టి కేంద్రీకరించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

గణేష్‌కుమార్‌కు దయాకర్ శుభాకాంక్షలు



తిరుపతి(మంగళం): అమరావతి రియల్ ఎస్టేట్స్, అమరావతి టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులు గణేష్ కుమార్‌కు మంగళం గ్రామపంచాయతీ కృష్ణవేణియాదవ్ కాలనీకి చెందిన వైసిపి నాయకులు దయాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరిన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

టీడీపీ కార్యకర్త మృతికి నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం లక్ష్మమ్మ కండ్రిగ బీసీ కాలనీకు చెందిన తెలు గుదేశం పార్టీ కార్యకర్త బాబు మృతిచెందారు. విషయం తెలుసు కున్న నగరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గాలి భానుప్రకాష్ సంఘటన స్థలానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రజనీకాంత్‌పై వైసీపీ వ్యాఖ్యలు సరికాదు



ప్రజాశక్తి-పిచ్చాటూరు: జగన్ ప్రభుత్వంపై రజనీకాంత్ చిన్న విమర్శ చేయకపోయినా ఆయనపై వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని టీడీపీ నాయకురాలు మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ మండిపడ్డారు. మండల కేంద్రమైన పిచ్చాటూరు టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.ఇళంగోవన్ రెడ్డి కార్యాలయానికి మంగళవారం మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే హెచ్ హేమలత విచ్చేశారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.ఇళంగోవన్ రెడ్డి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల వేదికపైన చంద్రబాబుపై పొగడ్తల జల్లు కురిపించారన్నారు. అనంతరం దీనిపై అధికార వైసీపీ నేతలు విమర్శల దాడి మొదలపెట్టారని వాపోయారు. వైసీపీ నేతలు రజనీకాంత్‌పై విమర్శలు చేసినందున ఆ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. తిరుపతి పార్లమెంట్ స్థాయిలో టీడీపీ పార్టీ క్షేత్ర స్థాయి నుంచి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు ఏకతాటిపై పని చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పద్దురాజు, వాసు, మునస్వామి యాదవ్, శ్రీనివాసులు, వరలక్ష్మి, మణికంఠ పాల్గొన్నారు.

అమరావతి రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలోని బొమ్మల క్వార్టర్స్ లో మంగళవారం అమరావతి రియల్ ఎస్టేట్, అమరావతి టూర్స్ అండ్ ట్రావెల్స్ కార్యాలయాలను తిరుమల నగర్ గ్రామ పంచాయతీ వైసిపి ఇంచార్జి గుండ్రాజు శివశంకర్ రాజు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మీదేవి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శివశంకరాజు మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ, అమరావతి రియల్ ఎస్టేట్, అమరావతి టూర్స్ అండ్ ట్రావెల్స్ నిర్వాహకులు కె. గణేష్ కుమార్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. గుండ్రాజు లక్ష్మీదేవి మాట్లాడుతూ తిరుమల తిరుపతి పర్యటనకు వచ్చి యాత్రికులకు టూర్స్ అండ్ ట్రావెల్స్‌తో నాణ్యమైన సేవలను అందించాలని చెప్పారు. కార్యక్రమంలో తిరుమల నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వకుళాగిరీష్, మంగళం డివిజన్ వైసీపీ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, తిరుపతి నగరపాలిక 50వ డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్, ఉప సర్పంచులు తిరుమల ప్రసాద్ బాబు, బైరెడ్డి రమేష్, రాజేంద్రప్రసాద్(రాజా), గోపి, జయప్రకాష్ (జెపి), మల్లికార్జున్, మురుగేష్, మణి, గాజులరమణ, వంశి వర్మ, భూపాల్, దయాకర్, జగన్, శ్రావణ్, ప్రకాష్, న్యూ ప్యూర్ ఆక్వా ఎండి మణిగండన్, గణేష్ సతీమణి అమరావతి, బ్రతల గోపి పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్‌కు పార్థసారథిరెడ్డి లేఖ

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట– తిరుపతి మధ్య వేస్తున్న ఆరు లైన్ల రోడ్డుపై సరైన స్పష్టత ఇవ్వాలని నాయుడుపేట సీనియర్ లాయర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వెందోటి.పార్థసారథి రెడ్డి తిరుపతి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో ఆయన కొన్ని కీలక అంశాలను అడిగారు. వీటిపై ఏమాత్రం అవగాహన లేకుండా ఇన్ని కోట్ల రూపాయల ప్రజాధనంతో పేదలకు ఉపయోగం లేని రహదారులు ఎలా నిర్మాణం చేస్తున్నారో చెప్పాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. నాయుడుపేట– విన్నమాల రైల్వే లైను నుండి ఎల్ ఏ సాగరం వద్ద భూ సేకరణ తర్వాత చట్టప్రకారం రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులను సమన్వయ పరచి గ్రామ సభ ఎందుకు ఏర్పాటు చేయలేదని, తల్వాయిపాడు నుంచి ఎల్ఏ సాగరం వరకు రోడ్డు ఎత్తు ఏడు నుంచి ఎనిమిది అడుగులు ఉంటుందని రైతులకు ముందుగా ఎందుకు తెలియజేయలేదని లేఖలో పేర్కొన్నారు. ఎల్ఏ సాగరం రెవెన్యూ పరిధి నుంచి తల్వాయిపాడు వరకు పారే నదులు గాని, కాలువలు గాని ఎలాంటి ప్రమాదం కలిగించే ప్రవాహ కారకాలు లేకపోయినప్పటికీ అంత ఎత్తైన రోడ్డు నిర్మాణం ఎందుకు వేయాల్సి వచ్చిందన్నారు. విన్నమాల రైల్వే లైన్ నుండి ఎల్ ఏ సాగరం, తల్వాయిపాడు మీదుగా మందబయిలు గిరిజనులకు, కరుమంచివారి కండ్రిగ హరిజనులకు, కానూరు అరుంధతీయులకు తల్వాయిపాడు ఎస్టీ, ఎస్సి, బీసీలకు నాయుడుపేట కు రాకపోకల నిమిత్తం ఎప్పటి నుంచో మనుగడలో ఉన్న రహదారులను పూర్తిగా మూసివేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందన్నారు. ఈ ఊర్ల నుంచి అవసరాల నిమిత్తం నాయుడుపేట టౌన్ కు వచ్చే ప్రజలకు ప్రత్యేకించి ఇటు అటు పొలాలున్న రైతులకు రెండు, మూడు మైళ్ల దూరం ఉందని, చుట్టూ తిరిగి రావాలంటే దాదాపు పదిహేను మైళ్ళు పెరిగి వారంతా అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో వీటినెందుకు పరిగణలోకి తీసుకోలేదన్నారు. రోడ్డు ఎత్తుగా పోవడంతో కాంట్రాక్టర్‌కు లాభమని.. అయితే ప్రజలకు కాదని, ప్రభుత్వ ప్రాజెక్టులు ప్రజా సంక్షేమానికా..? ఉన్నవారి కోసమా అని ప్రశ్నించారు. ఈ అంశాలన్నింటికీ చట్టప్రకారం సమాధానం ఇవ్వాలని.. సమాధానం రానిచో 166, 167, 217, 218, 219, 220, 420, 406, 407, 408 ఐ పి సి సెక్షన్ల ప్రకారం లోకాయుక్తలో పిటిషన్లు దాఖలు చేస్తామని లేఖలో పేర్కొన్నారు. ఈ నెల ఒకటో తేదీ మేడే సందర్భంగా ప్రజా సమస్యలు వివరించి తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తికి లేఖ రాసినట్టు వివరించారు.

ఘనంగా చెంగాళమ్మకు పూజలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని పిగిలాం కొత్తపాలెం హరిజనవాడలో నూతనంగా నిర్మించిన చెంగాళమ్మ ఆలయంలో మంగళవారం ఘనంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆలయం వద్దకు చేరుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం పొంగళ్లు పెట్టుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై నేడు రాస్తారోకో

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విశాఖ ఉక్కు పై రాస్తారోకోలో భాగంగా పున్నమి సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై జరుగు రాస్తారోకోను జయప్రదం చేయాలని సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఆర్ వెంకటేష్, పుత్తూరు పట్టణ కార్యదర్శి డి మహేష్ కరపత్రాలు విడుదల చేశారు.

రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉత్కర్ష మహోత్సవం

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బుధవారం నుంచి ఈనెల 5 వరకు జరగబోయే ఉత్కర్ష మహోత్సవం అనే మూడు రోజుల జాతీయ సమ్మేళనంలో భాగంగా మంగళవారం విశ్వవిద్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయం ఉపకులపతి జి.ఎస్. ఆర్ కష్ణమూర్తి మాట్లాడుతూ 1962లో సంస్కృత విద్యాపీఠానికి భవన నిర్మాణం జరిగిందని.. ఇప్పటికి 60 ఏళ్ల నిండిన సందర్భంగా వజ్ర మహోత్సవం జరుపుకుంటున్నామన్నారు. మూడు రోజులు అనేక కార్యక్రమాలను స్థానిక మహతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర సాంస్కృతిక శాఖ రాజ్య మంత్రి శ్రీ అర్జున రామ మెఘవాల్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారని వెల్లడించారు.

IN THE COURT OF ADDITIONAL SUB JUDGE PONNERI
O.S.No: 234 / 2022

E. Nagendran .....Plaintiff

Vs

Raja Vemulu
Propritor of Rudra Canteen .... Defendant

To
K. Raja Vemula,
Propreitor of Rudra Canteen,
No. 316/11A,
Matterimitta Village,
Sricity, Tada Mandalam,
Sullurpetta Taluk,
Nellore District,
A.P. State.
Sir,

The plaintiff field a suit against you before the Hon,ble court for recover of Money for Rs.98,200/- with interest and the said case is posted on 09/06/2023 for your appearance. you will appear before the above said court on 09/06/2023 at 10.30 A.M. If you have any objections you may appear in person or an Advocate. If you fail to do so, the matter will be decided exparte.

R. MANICKAVELU,
M.A., B.L.,
Advocate Ponneri.
Mob no. 8754685865

IN THE COURT OF ADDITIONAL SUB JUDGE PONNERI
I.A.No: 1 of 2022, O.S.No: 124 of 2014

J. Girish Kumar .....Petitioner/Plaintiff

Vs

1. Balakrishna (died)
2. The District collector, Thiruvallur District
3. The Tahsildar, Ponneri.

......1 to 3 Respondents/1 to 3 Defendants

4. Chellammal
5. Latha ....4&5 Respondents/4&5 Defendants

To
Chellammal, W/o. Late. Kistaiah,
Kappalur Kandigai Village, Naidupettai Mandalam, Nellore District, A.P. State.
Madam,

The Petitioner/plaintiff field a suit against the defendants 1 to 3 for the relief of declaration of plintiff's title and consequential of permanent injunction and declaration that the cancellation of settlement deed. The 1st defendant was died. The 4th and 5th Respondents added as parties in this petition/suit. the above petition is posted on 02/06/2023 for your appearance. you will appear before the Hon'ble court on 02/06/2023 at 10.30A.M. If you have any objections you may appear in person or an Advocate on the said day. If you fail to do so, you will be set exparte.

R. MANICKAVELU, M.A., B.L.,
Advocate, Ponneri - 601 204,
Mob no. 8754685865

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కడప.

O.S.No. 688/2007

ఎన్.రామచంద్రారెడ్డి, S/o గంగిరెడ్డి, C/o పి.యశోదమ్మ, డోర్‌నెం.3/287-2, ఫస్ట్‌ఫ్లోర్, శాస్త్రినగర్, అక్కాయపల్లె, కడప. ...వాది

Vs

ఎన్.గంగిరెడ్డి, S/o ఓబుల్‌రెడ్డి (D3)
having died leaving behind his legal heirs
1. నిమ్మకాయల భాగ్య, W/o. ఎన్.గంగిరెడ్డి, (D11)
2. నిమ్మకాయల వెంకటశశాంక్ రెడ్డి, S/o గంగిరెడ్డి (D12)
3. నిమ్మకాయల నీరజ్‌రెడ్డి, S/o గంగిరెడ్డి.(D13)

(All are residings of D.No.19-46-270, SBI Colony, Tirupathi Urban, Chittor Dist.)

...ప్రతివాదులు D-11 to D-13

ఇందుమూలముగా తెలియజేయునది పై దావా యందలి వాది షెడ్యూలు దాఖలా ఆస్తి పైన దావా వేసి యున్నారు. సదరు దావా యందు పలుమార్లు బత్తా సమన్లు పంపినను పై కనపర్చిన ప్రతివాదులు (D-11 to D-13) మీరు ఉద్దేశ్యపూర్వకంగా దాటవేయుచున్నందున, కోర్టు వారి ఆదేశానుసారము మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా పై కనపర్చిన ప్రతివాదులు పైన నోటీస్ ద్వారా తెలియజేయడమైనది. కావున తేది 09.05.2023 ఉదయం 10.30 సమయమునకు మీరు స్వయంగా లేక వకీలు ద్వారా కానీ రాజశ్రీ కోర్టు వారి సముఖమునకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనియెడల మీకు పరోక్షముగా తీర్మాణము జరుగునని తెలియజేయడమైనది.

//ఇది కోర్టు వారి ఆదేశము//

యం.రామక్రిష్ణ M.A.,B.L.,
అడ్వకేట్, కడప. సెల్: 9550758486.

జగనన్న పథకాలతో ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి-ఓజిలి: సంక్షేమ పథకాలతో ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. మండల పరిధిలోని భువనగిరిపాలెం, పెద్దపరియ రాచపాళెం ,పెద్దపరియ గ్రామ సర్పంచులు చల్లా హంసవేణి, గోవింద సుధా, వెంక టరమణ రాజు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రతి పేదవాడికి ప్రభుత్వ భూములు కల్పించాలని, పెద్దపరియ రాచపాళెం గ్రామానికి శాశ్వత రహదారిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు విన్నవించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, కో ఆప్షన్ మెంబర్ ఖాదర్‌బాషా, ఉచ్చూరు హరనాథరెడ్డి, వెంకటసుబ్బరాజు, దామోదర్ రాజు, గద్దుగుంట ప్రసాద్, బట్టికాయల కష్ణయ్య, గోవింద పోలయ్య, ప్రభుత్వ శాఖ అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అంతరాయానికి చర్యలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ : మండల కేంద్రంలో సోమవారం కురిసిన గాలివానకు సబ్ స్టేషన్ కు వచ్చే 33 కేవీ లైన్ విద్యుత్తు స్తంభాలు నీర్పాకోట చెరువు కట్ట వద్ద విరిగి పడిపోవడంతో సోమవారం విద్యుత్ అంతరాయం జరిగింది. భవాని శంకరాపురం, కాంపాలెం, తహనగరు గ్రామాల్లో సుమారు 14 స్తంభాలు నేలకొరిగాయి. వ్యవసాయ పొలాలలో నీరు అధికంగా ఉన్న కారణంగా పునరుద్ధరణ పనులు ఆలస్యం అవుతున్నాయి. విద్యుత్ శాఖ సిబ్బంది, రైతుల సహకారంతో త్వరితగతిన పూర్తి చేస్తామని ఏ ఈ పుణ్యకోటి తెలిపారు.

చంద్రగిరిలో మూడు ఇళ్లల్లో చోరీ

ప్రజాశక్తి-చంద్రగిరి: చంద్రగిరిలో తాళాలు వేసిన మూడు ఇళ్లల్లో చోరీలు జరిగాయి. చంద్రగిరి పట్టణం, కొత్తపేట శ్రీశ్రీ నగర్ లో కాపురం ఉంటున్న ఈశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం అనంతపురం వెళ్లింది. అర్ధరాత్రి ఆమె ఇంటి తాళాలు పగులగొట్టి దాచి ఉంచిన నగలు దోచుకెళ్లారు. అలాగే విజయనగర్ కాలనీకి చెందిన సుమతి తాళాలు వేసుకుని మేడపై నిద్రపోతోంది. ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. సుమతి ఎదురు ఇంట్లో ఉంటున్న మేఘన ఇంటికి తాళం వేసి తిరుపతికి వెళ్లింది. మేఘన ఇంట్లో కూడా చొరబడి దోచుకెళ్లారు. ఎంత నగదు, బంగారం చోరీ జరిగిందన్న అంశం పై పోలీసులు ఆరా తీస్తున్నారు. చంద్రగిరి సీఐ ఓబులేష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి మత్తులో ముగ్గురు యువకులు

ప్రజాశక్తి-చంద్రగిరి: చంద్రగిరిలో గంజాయి ముఠాకు హద్దే లేకుండా పోయి పెట్రేగి పోతున్నారు. గంజాయి అమ్మకాలు బహిరంగ రహస్యమే అయినా ఈ ముఠాకు పగ్గాలు వేసే వారే కరవయ్యారు. పోలీసులకు సవాల్ విసురుతున్న ఈ ముఠా నాయకుడుని అదుపులోకి తీసుకోలేక పోతుండటంతో స్థానిక ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం చంద్రగిరి పాతపేట రెడ్డి వీధికి చెందిన ఓ వ్యక్తి అంత్యక్రియల ఏర్పాట్లు చేస్తున్న జనం పైకి బైక్‌తో గంజాయి బ్యాచ్ యువకులు దూసుకెళ్లారు. దీంతో ఆ ముగ్గురు యువకులు రోడ్డు పై పడటంతో వీరితో పాటు పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. మత్తులో ఉన్న యువకులకు దేహశుద్ధి చేసిన స్థానికులు గంజాయితో పాటు ఇద్దరు యువకులను పోలీసులకు అప్పగించారు. వాహనం నడుపుతున్న ఓ యువకుడు పరారు కాగా.. ఆ యువకుడు కోసం పోలీసులు గాలిస్తున్నారు. పొరబాటుగా ఈ యువకులు ఎవరైనా పట్టుబడితే వాళ్ల ముఠా నాయకుడు క్షణాల్లో వచ్చి విడిపించుకొని వెళ్తుండటంలో మతలబు ఏమిటో ప్రశ్నగా మారింది. సోమవారం రాత్రి మూడు ఇండ్లలో చోరీ జరిగింది. ఈ గంజాయి ముఠా పై చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేయకపోతే చంద్రగిరి లో దారుణాలు జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ గంజాయి ముఠా ను అరికట్టడం సాధ్యం కాదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

IN THE COURT OF THE VII ADDL DISTRICT JUDGE, GUDUR
G. O. P. No: 9 / 2023

In the matter of Minors by namely 1. Desireddy Sai Varshitha Daughter of late Ramesh Reddy, Hindu, aged about 16 years, student of Intermediate 1st year, residing at Chendodu Village, Kota Mandal, Tirupati Dt. 2. Desireddy Hanith Reddy son of late Ramesh Reddy, Hindu, aged about 14 years, student of 8th class, residing at chendodu Village, Kota Mandal, Tirupati Dt.
Desireddy. Sumalatha
Wife of late Ramesh Reddy,
Hindu, aged about 39 years,
House wife, resident of Chendodu Village,
Kota Mandal, Tirupati Dt. .....Petitioner

Vs

Nil ....Respondent

GENERAL NOTICE

Whereas the petitioner by namely Desireddy Sumalatha wife of late Ramesh Reddy resident of Chendodu Village of Kota Mandal, Tiruapti Dt filed the petition before this Hon'ble court prays that to accord permission to the petitioner who is natural guardian/mother of the minor wards by namely 1. Desireddy Sai Varshitha D/o late Ramesh Reddy, Hindu aged about 16 years, Student of Intermediate 1st year, 2. Desireddy. Hanith Reddy son of late Ramesh Reddy, Hindu, aged about 14 years, student of 8th class to sell away the 2/4th joint share of the minor wards along with 2/4th joint share of the petitioner and her mother-in-law by namely Desireddy Sujathamma over the petition schedule property for total sale considenration at Rs.25,93,800/- to the proposed vendee by namely Somu. Amarendra Reddy son of seshu Reddy resident of Chendodu Village of Kota Mandal, Tiruapti Dt Who entered in to Agreement of sale Dt. 7-2-2023 with a direction to deposit the sale proceeds of the 2/4th share of the minor wards in any nationalized bank till the wards attaining majority and utilize the monthly interest accruing therein. Therefore if any objections to general public, kindly attend before the above this Hon'ble court on 12-5-2023 at 10.30 hours either Personally or through pleader filed your objections. If any objections are not come and filed any of the objectors on the 12-5-2023 the matter will be decided without objections.

S. GANGI REDDY, M.A., B.L.,
ADVOCATE FOR THE PETITIONER